తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
17 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## "జనంసాక్షి" కథనానికి స్పందన..!

### పలిగిన పైపులైనుకు మరమ్మతులు


### వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో రెండు చోట్ల నాలా పైపులైన్లు పనికి పోవడంతో "పలికిన పై,ప్ లైన్ వృధాగా పోతున్న నీరు" అనే శీర్షికతో జనంసాక్షిలో వచ్చిన కథనానికి స్పందించిన మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి వెంటనే స్పందించారు. భారీ లోడ్ తో లారీలు పోవడం వల్ల ఈ విధంగా జరిగిందని శెట్టి శ్రీనివాస్ తెలిపారు. వెంటనే మరమ్మతులు చేయాలని కమిషనర్ ఆదేశించడంతో మంగళవారం కొత్త పైపులు వేసి మరమ్మత్తులు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపల్ ప్రాంతంలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

## ఎంచికల్ పేట్‌లో కోతి దాడి..!

### తీవ్రంగా గాయపడిన మహిళ



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మి అనే మహిళ కోతి దాడిలో తీవ్రంగా గాయపడింది. ఆ మహిళను కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకరాగా ప్రథమ చికిత్స అనంతరం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు సమాచారం. ఇప్పటికే పెంచికల్ పేట్ గ్రామంలో సుమారు 50 మంది వరకు కోతుల దాడిలో గాయపడినట్లు తెలిసింది. కోతుల బెడద తీవ్రంగా ఉందని.. కోతుల బారినుండి తమను రక్షించే విధంగా చర్యలు చేపట్టాలను గ్రామ ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



## మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

2లో

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్..

వార్తా లోపలి పేజీలో



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

### పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు

**కరీంనగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
ఈ నెల 17 నుండి 25 వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి.కేధార్ నాధ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్ లో జరిగిన అండర్ 14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాధ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్ , యస్.రాజు పాల్గొన్నారు.



2లో

## చివరి దశ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## అంతటి రాయలింగు గౌడ్ కు కన్నీటి వీడ్కోలు

- ముగిసిన అంతటి రాయలింగు గౌడ్ ప్రస్థానం
- 11 సంవత్సరాలు ఉపసర్పంచిగా, వార్డు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం
- రాయలింగు గౌడు గుండెపోటుతో మృతి
- సుల్తానాబాద్ లో విషాదం



**సుల్తానాబాద్,డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
సీనియర్ కాంగ్రెస్ నేత జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాయలింగు గౌడ్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అంతటి రాయలింగు గౌడ్ మృతితో సుల్తానాబాద్ లో విషాద ఛాయలు నెలకొన్నాయి. బంధువుల రోదనలతో సుల్తానాబాద్ మారు మ్రోగింది. కాగా అంతటి రాయలింగు గౌడ్ 11 సంవత్సరాలు సుల్తానాబాద్ గ్రామ సర్పంచిగా, వార్డు మెంబర్గా ప్రజలకు సేవలు అందించారు. స్వర్గీయ గరిగే మధురయ్య సర్పంచ్ గా

## సుడా చైర్మన్ ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు

### సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను శాలువాలతో సన్మానించి, మిఠాయి తినిపించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..



**కరీంనగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
నూతనంగా ఎన్నికైన సర్పంచులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి, మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు. జిల్లా మంత్రుల సహకారంతో సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు. సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి, ఏలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు, జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్, ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ, బహదూరా?న్ పేట్ సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, వేల్పుల రవీందర్ రావు, మీసాల సాయిలు, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నగరంపల్లి గ్రామ సర్పంచ్ ను సత్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం నగరంపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో సోమవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో సర్పంచ్ నాతరి లత-శ్రీనివాస్, ఉపసర్పంచ్ పోరెడ్డి ప్రసన్న-తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు నౌండ్ల సదానందం, మల్యాల కిరణ్ కుమార్, తోకల శ్రీనివాస్, ఏట శ్రీనివాస్ లను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సత్కరించి శుభాకా%శీ%క్షలు తెలిపారు. తమ విజయానికి క ృషి చేసిన ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామస్తులకు, నాయకులు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు ఈ సందరరేగా సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం ప్రభాకర్, బూడిద రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకర్లపల్లి మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని (జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ తో పాటు బీఆర్ఎస్వి నియోజకవర్గ సెక్రెటరీ ఆకుల సాయికుమార్ మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కాకర్లపల్లి గ్రామానికి ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నకైనా వార్డ్ మెంబర్ లు మంత్రిని శాలువాతో సత్కరించారు. గ్రామ అభివ ృద్ధి కొరకు క ృషి చేయాలని నూతనంగా ఎన్నికైనా వార్డ్ మెంబర్లకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనెవేన ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండే రాజయ్య, కనవెన కుమారస్వామి యాదవ్, వార్డ్ మెంబర్లు మేదరవేన పద్మ రాము, కలకుర్తి మౌనిక, మహేష్, సేనం సంతోష్, రామగళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డ్ సభ్యులను అభినందించిన

## బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్



**రాయికల్ డిసెంబర్ (జనం సాక్షి ):**రాయికల్ మండల్ కూర్మపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థి సర్పంచ్ మ్యాకల మల్లేష్ ,ఉప సర్పంచ్ పుల్ల లత-మల్లేష్ గారు మరియు వార్డ్ మెంబెర్స్ దాయాల మధుకర్,పుల్ల మల్లేశం,పుల్ల తిరుపతి గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్.బోగ శ్రావణి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్,రవీందర్,పుల్ల మల్లేష్,అది అంజయ్య,పుల్ల మల్లేష్,దాయాల చిన్నమల్లయ్య,దాయాల పెద్దమల్లయ్య,దాయాల మల్లేశం,సాంబ అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చింతామణి తండాలో యాసంగి మొక్కజొన్న సాగు పైన అవగాహన సదస్సు



**రుద్రంగి డిసెంబర్ 16 (జనం సాక్షి)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ వారి ఆద్వర్యంలో అఖిల భారత మొక్కజొన్న పరిశోధన విభాగం వారి సౌజన్యంతో గిరిజన కులాల ఉపప్రణాళికలో భాగంగా చింతామణి తండాలో యాసంగి మొక్కజొన్న సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా వ్యవసాయ పరిశోధన స్థానం,కరీంనగర్ సేద్య విభాగం శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్ గారు మాట్లాడుతూ... ఈ క్రార్యాక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించి, యాసంగి మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు మరియు జీరోటిల్లేజీ పద్ధతిలో మొక్కజొన్న సాగు గురించి తెలియజేశారు.తదుపరి శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి మొక్కజొన్నలో హైబ్రిడ్ విత్తనోత్పత్తి గురించి వివరాలు, యాసంగి మొక్కజొన్న సాగులో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి, ముఖ్యంగా కత్తెర పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు. పిమ్మట వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. ఇ.ఉమారాణి మాట్లాడుతూ... యాసంగి సాగు కు అనువైన మొక్కజొన్న సంకర రకాలు మరియు వాటి గుణగణాలు గురించి వివరించారు. పిమ్మట తదుపరి మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి ప్రియదర్శిని రైతులను ప్రోత్సహిస్తూ మొక్కజొన్న సాగులో వారి సందేహాలను నివ ృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న పండించే రైతులకు గిరిజన కులాల ఉపప్రాణాళిక క్రింద రైతులకు ఎండు తెగులును తట్టుకునే కరీంనగర్ మక్కా-1 అనే హైబ్రిడ్ మక్కజొన్న విత్తనం పంపిణి చేయడ%శీ% జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని రైతులను ప్రోత్సాహిస్తూ మొక్కజొన్న పంటలో సందేహాలు నివ ృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ వెంకటేష్, అభ్యుదయ రైతులు శ్రీ తిరుపతి నాయక్, శ్రీ గణేష్ నాయక్, శ్రీ బాలకిషన్, శ్రీ చందర్ నాయక్, గుగులోతు సరోజ మరియు 52 మంది రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

## మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**ముస్తాబాద్ డిసెంబర్ 16 (జనం సాక్షి)**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల ఎన్నికల అధికారి ఎంపిటివో లచ్చులు, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ముస్తాబాద్, మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు . ఎన్నికలకు మండలాల్లో కలిపి మొత్తం 700 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ , మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు రామచందర్ ఎంపీడీవో లచ్చులు ఎంఈఓ రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండల్ సర్పంచు ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవమైన న్యావనంది శేఖర్



**కథలాపూర్, డిసెంబర్ 16,(జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత లో భాగంగా నిర్వహించినటువంటి స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో స్థానిక ప్రజలు కాంగ్రెస్ కి బ్రహ్మరథం పట్టారు అందులో భాగంగా కథలాపూర్ మండలంలోనూ అధిక సర్పంచ్ సీట్లను గెలుచుకొని అధికార పక్షం ముందు వరుసలో నిలువగా మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచులుగా ఎన్నికైన వారిలో మెజారిటీ వర్గం సర్పంచ్ లు స్థానిక వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీను ఆదేశాలతో కథలాపూర్ మండలంలో సర్పంచిగా ఎన్నికైనటువంటి న్యావనంది శేఖర్ ని మండల్ సర్పంచ్ లా ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ విషయాన్ని మంగళవారం ఉదయం న్యావనంది శేఖర్ ను కథలాపూర్ మండల్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా బలపరిచినటువంటి సర్పంచులు,ఎండీ అజిమ్, గౌతమి, సుజాత, శివాని, ముధం రవి, శేఖర్, గుంటుక మనోహర్, లక్ష్మి, రాజ గంగారం, తిరుపతి, లక్ష్మి, తెలుపుతూ నూతన మండల ఫోరం అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు,

ఈ సన్మాన కార్యక్రమంలో, రాష్ట్ర కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్,రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తొట్ల అంజయ్య, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, గార్లతోపాటు అంగ మహేష్ అలాగే పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వ సలదారుడు సుదర్శన్ రెడ్డి



**బోధన్, డిసెంబర్ 16 ( జనంసాక్షి ) :** మున్సిపల్ అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారించి కోట్లాది రూపాయల నిధులతో అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అయితే మున్సిపల్ పరిధిలోని ప్రజలు పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివ ృద్ధికి సహకరించాలని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మున్సిపాలిటీలో కోటి 72 లక్షలతో 15 చెత్త తరలింపు వాహనాలను కొనుగోలు చేయగా వాటిని ప్రభుత్వ సలదారుడు సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభిం చారు. ఇప్పటికే 64 లక్షలతో రెండు జెసిబిలను సైతం కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందఠరేగా బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బోధన్ మున్సిపాలిటీలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు పైప్ లైన్ లీకేజీలు మరమ్మత్తులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గత టిఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోయిందని అయితే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. బోధన్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయనున్నట్లు సుదర్శన్ రెడ్డి వివరించారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ క ృష?, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రవేశపెట్టిన గోవా టూర్‌ను సద్వినియోగం చేసుకోండి



**ఎడపల్లి, డిసెంబర్ 16 ( జనంసాక్షి ) :** తెలంగాణ ఆర్టీసీ ప్రవేశపెట్టిన యాత్రలో భాగంగా బోధన్ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 24 తేదీన బోధన్ నుండి బయలుదేరే గోవా స్పెషల్ యాత్ర సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు మంగళవారం ఎడపల్లి మండలంలో విస్త ృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈనెల 24వ తేదీన బోధన్ డిపోకు చెందిన బస్సు గోవా యాత్రలో భాగంగా తుల్జాపూర్, పండరిపూర్, శిఖర్ శిగ్నాపూర్, కొల్హాపూర్ అమ్మవారిని దర్శించుకొని గోవా చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో మురుడేశ్వర్ పర్లి వైద్యనాథ్ జ్యోతిర్లింగ ఆలయం, అవండా నాగనాథ్ ఆలయం, నాందేడ్ లోని గురుద్వార దర్శనం చేసుకుని ఈనెల 28వ తేదీన బోధన్ చేరుకుంటుందని ఆర్టీసీ అధికారులు వివరించారు. బోధన్ నుండి బయలుదేరే సూపర్ లగ్జరీ బస్సు చార్జి ఒకరికి 4700 రూపాయలు చెల్లించాలని వారు వివరించారు. ఈ మేరకు ఎడపల్లి ట్రాన్స్ కో ఏఈ ఎడ్ల కిషోర్ రెడ్డి లైన్మెన్ పవన్ తో పాటు సిబ్బందిని కలిసి గోవా యాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్స్ మధు, వై ఆర్ డి గౌడ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి సొరంగ మార్గాన్ని సందర్శించిన ఏఎంసీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి డిసెంబర్ 16** రుద్రంగి మండల ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో సింగరేణి సొరంగ మార్గాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందఠరేగా సింగరేణి బొగ్గు ఉత్పత్తి అయ్యే సొరంగ మార్గం ను రుద్రంగి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు తుమ్మనపల్లి నరేందర్ మరియు తీగల శోభన్ రావు కలిసి సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.... సింగరేణి కార్మికుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగిందని ప్రపంచానికి వారు అందిస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు. సింగరేణి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే ఐదు 5 ఇంక్లోవ్ నీ చేరుకున్నామని తెలిపారు.



## సర్పంచు, వార్డు మెంబర్లను సన్మానించిన కుమ్మన్ పల్లి గ్రామస్తులు



**బోధన్, డిసెంబర్ 16 ( జనంసాక్షి ) :** సాలూర మం డలం కుమ్మన్ పల్లి గ్రామ సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి, వార్డు మెంబర్లను ఎస్సీ కమిటీ హాలులో మంగళ వారం ఘనంగా సన్మానిం చారు. ఈ సందఠరేగా సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్తుల పూర్తి సహకారంతోనే సర్పంచుగా గెలవడం జరిగిందని భవిష్యత్తులో సైతం గ్రామ అభివ ృద్ధిలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరూ కలుపుగోలుగా ఉంటూ గ్రామ అభివ ృద్ధి కోసం తమ సహకారాన్ని అందించాలని, ఎలాంటి బేషజాలకు వెళ్లకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణంను నెలకొల్పుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఉం డాలని సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూరమ్మ కాలువలో భూమి కొలిపోయిన రైతులకు ఎకరాకు 50 లక్షలు ఇవ్వాలి



**కథలాపూర్, డిసెంబర్ 16,(జనం సాక్షి)**కథలాపూర్ మండల లోని కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం ఎకరాకు సుమారు 50 లక్షలు ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు అదేవిధంగా రైతుల కు భూమికి బదులు గా సారవంతమైన భూముల నైనా కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రాజెక్ట్ పనులలో అవకతవకలు జరగకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు లేని పక్షంలో రైతుల తో కలిసి పోరాటం చేస్తామని ఈ సందఠరేగా తెలియా చేశారు మరియు రైతుల కు వేసవి పంట రైతు బరోసా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ న్నాం ఈ సమావేశం లో రైతు నాయకులు ఏనుగు తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు

## మండల అధ్యక్షునికి, సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం



మంథని, (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్, కమాన్ పూర్ సర్పంచ్ గా విజయం సాధించిన రంగు సత్యనారాయణ గౌడ్ ని, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్ కమాన్ పూర్ ఏడవ వార్డ్ సభ్యులు పంజా సాయిరాం గౌడ్ లను కమాన్ పూర్ బాపూజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు గొడిసెల స్వామి తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్



**రాయికల్ డిసెంబర్ 16 (జనం సాక్షి):** రాయికల్ మండలంలోని బోర్నాపల్లి, గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్ మరియు లోహియా మేనేజర్ విజయ్ భరత్ పరిశీలి ంచడం జరిగింది. ఈ సందర్భంగా లోహియ మేనేజర్ మాట్లాడుతూ... ప్రస్తుతం 30-36 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో ప్రతి 3 నెలకు ఒకసారి సిపారు చేసిన ఎరవులు ( యూరియా: 650 గ్రా, స్పవ్: 937 గ్రా, మాగసో 4 :250 గ్రా, బోరాన్ 100గ్రా, ప్రతి 6 నెలలకు మొక్క మొదలు నుండి 3 ఫీట్ దూరం లో వేసుకోవాలి.ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత హెచ్ఈఓ కు లేదా లోహియ ఫీల్డ్ స్టాఫ్ మరియు ఏవో కి దరఖాస్తు చేసుకోగలరు అని సూచించారు.ఈ కార్యక్రమం లో , ఉద్యాన విస్తరణ అధికారి . రాజేష్, లోహియ మేనేజర్ విజయ్ భారత్, ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్,మరియు రైతులు తీగల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## నలంద పాఠశాలకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు



**ఆర్మూర్,డిసెంబర్ 16 (జనంసాక్షి):**నలంద పాఠశాల విద్యార్థులు రామన్ మ్యాథ్స్ మహోత్సవ్ ఐఐటి పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయి 1వ ర్యాంకులను 4వ తరగతి శ్రీ మహాలక్ష్మి,6వ తరగతి శివమణి శంకర్,రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకులను 8వ తరగతి కె.నితిష,పి.నితిష,రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకులను 5వ తరగతి సాక్షిత,7వ తరగతి కె. రుషిక,8వ తరగతి పి.హరిణి,హ ృద్య శ్రీ,నహిద,అశ్విత,అబ్దుల్ అర్హాన్,శ్రీకర్ సాధించి పాఠశాలకు గొప్ప పేరుని తీసుకువచ్చారు.నలంద హైస్కూల్ యాజమాన్యం, సిబ్బంది అంకితభావం,అదుతేమైన విజయానికికారణమన్నారు. ర్యాంకులను సాధించిన విజేతలకు హ ృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారువిద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన క ృషిని,తల్లిదండ్రుల నిరంతర మద్దతును కూడా పాఠశాల అభినందించింది.

## వ్యాస భారత రత్నమాల పద్యపారాయణం

**రాయికల్ డిసెంబర్6 (జనం సాక్షి ):**శ్రీ కంచి కామకోటి శంకరమఠం చంద్రశేఖర్ సరస్వతి మహాస్వామి వారి 32వ ఆరాధనోత్సవాల సందఠరేగా మంగళవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులు మహాకవి బమ్మెర పోతన రచించిన మహాభాగవతం, నన్నయ్య తిక్కన ఎర్రనలు కవిత్రయం రచించిన వ్యాసభారతం లోని ఎంపిక చేసిన తెలుగు పద్యాలు పఠనం చేశారు. కంచి పీఠాధిపతి వారు ఆశీస్సులతో కూడిన సర్టిఫికెట్ లు అమ్మవారి ఫోటో, కంకణం,ప్రసాదం పాఠశాలకు పంపించగా, వాటిని పద్యపఠనం చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ఉపాధ్యాయులు జి.తరంగణి, ఎ.రజిత, పి.రమేష్ ,పి.స ృజన తదితరులు పాల్గొన్నారు.



## జీఎం లలిత్‌కుమార్‌ను కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాంకుమార్, ప్రెస్‌క్లబ్ సభ్యులు మంగళవారం ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం ప్రెస్‌క్లబ్ సభ్యులను పరిచయం చేసుకొని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాంసుందర్‌ను శాలువాలతో సన్మానం చేసి పూలబొకేను బహుకరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.సింగరేణి సంస్థ ద్వారా పారిశ్రామిక సత్సంబంధాలు మెరుగుపరచటానికి పత్రికముఖంగా ఎల్లవేళలా తమకు తోడ్పాటు..సహాయ సహాకారాలు అందించాలని తెలిపారు.అనంతరం నూతన కమిటి కార్యవర్గం జీఎం డి.లలిత్‌కుమార్‌ను శాలువాలతో సన్మానం చేసి బోకే అందజేశారు.ఈ కార్యక్రంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, డివైపియం వేణు, సీనియర్ పివో హనుమంతరావు, నూతనంగా ఎంపికయిన ప్రెస్‌క్లబ్ సభ్యులు అధ్యక్షులు డి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్‌కుమార్, కోశాధికారి టి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు తగరపు శంకర్, కేవీస్ వాసు, ఇజగిరి శ్యాం, జాయింట్ సెక్రెటరీ మామిడి అశోక్, బిక్షపతి, కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, బొల్లం మధు, జడల సంపత్, నరేందర్‌రెడ్డి, దెబ్బేట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1లో పర్యటించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థ నూతన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) పి.బాల రాజు మంగళవారం తొలిసారిగా రామగుండం-1 ఏరియాలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా ఏరియా జిఎం లలిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.జీఎం సీఎస్ఓకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.సెక్యూరిటీ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,సెక్యూరిటీ సిబ్బంది బొకే, శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా సీఎస్ఓ, భద్రతా సిబ్బంది పనితీరు,వారికి ఎదురయ్యే సమస్యలు,సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం,ఆయన ఆర్జీ 1 ఏరియాలోని ఓ.సి.5 చెక్ పోస్టులను తనిఖీ చేసి,కోల్ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన లారీలను చెక్ అవుట్ చేసే విధానాన్ని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ద్వారా తెలుసుకున్నారు.అనంతరం సెంట్రల్ స్క్రాప్ యార్డ్‌ను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు.భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటిస్తూ, సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని ఉద్బోధించారు.అలాగే,సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు, మహమ్మద్ అక్బర్ అలీ,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఇంచార్జీ సీఎండీగా కృష్ణభాస్కర్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఇంచార్జ్ సీఎండీగా కృష్ణభాస్కర్ బాధ్యతలు చేపట్ట నున్నారు .కృష్ణభాస్కర్ (2012 ఐఎఎస్) బ్యాచ్‌కు చెందారు .సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి,సంస్థ ప్రతిష్ఠ మరింత పెరిగేలా నాయకత్వం దోహద పడాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ ఆకాంక్షించారు.

# శరీర దానానికి తల్లిబిడ్డ అంగీకారం

## అభినందించిన సదాశయ ఫౌండేషన్



**గోదావరిఖని, జనంసాక్షి :** తల్లి చూపిన దారి..కూతురు ఎంచుకున్న గమ్యం మానవత్వానికి నిలువెత్తుప్రతీకగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు తల్లిబిడ్డలు.రామగుండం ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు.పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు.మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారదం సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు.మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు.తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితోపాటు తానుకూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరించారు.ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు,జిల్లా సలహాదారు తడబోయిన్ను రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మాచారి,వాసు,వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.


## పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ పొందాలి




**గోదావరిఖని, జనంసాక్షి :** పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ పొందాలని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.నర్సింహారెడ్డి అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ త్వరలో కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ నిర్వహించనున్న బొగ్గు బ్లాక్‌ల వేలంలో పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ పొందేందుకు పాల్గొనాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 14వ/24వ ట్రాంచ్‌లో మొత్తం 41 బొగ్గు బ్లాక్‌లను వేలానికి పెట్టగా, అందులో పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను కూడా లిస్ట్ చేసినట్టు తెలిపారు.ఈ బ్లాక్ విస్తీర్ణం సుమారు 607 హెక్టార్లు కాగా, దాదాపు 60 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్టు అంచనా ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం మణుగూరు ఏరియాలో పీకే ఓసీపీ, కొండాపురం ఎంఎన్‌జీ ఓసీపీ మైన్స్ నడుస్తున్నాయని, వీటిలో అండర్‌గ్రౌండ్ మైన్‌కు కేవలం ఒక సంవత్సరం మాత్రమే జీవితం మిగిలి ఉండగా, పీకే.ఓసీపీ మైన్‌కు సుమారు 6 సంవత్సరాల జీవిత కాలమే ఉన్నదని తెలిపారు.అంతేకాకుండా ఎంఎన్‌జీ ఓసీపీ ఫేజ్-1కు సంబంధించిన ఫారెస్ట్ ల్యాండ్ అనుమతులు ఇంకా రావాల్సి ఉన్న నేపథ్యంలో, పీకే ఓసీపీ మైన్ కూడా త్వరలో ముగిసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో బ్లాక్‌ను సింగరేణి సంస్థ ఆక్షన్‌లో పొందితే,పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ మైన్ జీవిత కాలం సుమారు మరో 20 సంవత్సరాలు పెరుగుతుందని, తద్వారా మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి కొనసాగడం, కార్మికుల ఉద్యోగ భద్రత, అలాగే ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.ఈ బ్లాక్‌ను ఇండిపెండెంట్‌గా నడపడం సాధ్యం కాదని, ఇక్కడ తవ్వే ఓవర్‌బర్డెన్ (ఓబీ) మట్టిని పీకే ఓసీపీ మైన్ వాయిడ్స్‌లోనే డంప్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఒకవేళ ప్రైవేట్ సంస్థలకు ఈ బ్లాక్ అప్పగిస్తే, సింగరేణి బౌండరీ, పీకే-ఓసీపీ డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్ మధ్య ప్రత్యేక బౌండరీ ఉంచాల్సి రావడం వల్ల సుమారు 50 శాతం బొగ్గు రిజర్వులు తీయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.అలాగే డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ తీయడానికి ప్రైవేట్ భూములు సేకరించాల్సి రావడంతో వ్యయం భారీగా పెరుగుతుందని అన్నారు.ఈ బ్లాక్‌ను సింగరేణి సంస్థే నడిపితేనే ఆర్థికంగా ప్రయోజనకరమని, ఇప్పటికే మణుగూరు ఏరియాలో ఉన్న సీహెచ్‌పీ రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు పూర్తిగా ఉపయోగపడటం వల్ల ఖర్చులు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, బ్రాంచ్ , మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## సర్పంచ్, వార్డ్ సభ్యులను అభినందించిన మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముజాస్

**రాయికల్ డిసెంబర్16 (జనం సాక్షి ):** రాయికల్ అల్లిపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ ఎంభారీ గౌతమి , వెంకటేష్ ,ఉప సర్పంచ్ గురులింగు వినయ్, మరియు వార్డ్ మెంబెర్స్ ఏ. రాజకుమార్ అత్తినేని వనిత, లను మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముజాస్, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ , దేవి, ఎండి ఇస్మాయిల్, మందరవి,కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమిషనర్‌ను కలిసిన థోండి రమణ

**ఆర్మూర్,డిసెంబర్ 16(జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రేడ్ వన్ ఆఫీసర్ పూజారి శ్రావణి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు.మున్సిపల్ పరిధిలోని 30,29, 13వ వార్డులలో ఉన్న సమస్యలను కమిషనర్ ద ృష్టికి తీసుకు వచ్చారు.వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పట్టణ అభివ ృద్ధికి క ృషి చేయాలన్నారు. వీరితోపాటు వార్డు ఇంచార్జిలు కన్నం లక్ష్మణ్,పింజ అభినవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నం ప్రసాద్, పసుపుల నరేష్,పింజ రాజశేఖర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.







# సబ్ కలెక్టర్, డిఎల్పీవోఓలను సన్మానించిన బోధన్ డివిజన్ ఎంపీడీవోలు

**బోధన్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
బోధన్ డివిజన్ పరిధిలో మొదటి విడతగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసినందుకు కృతజ్ఞతగా బోధన్ డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజులను ఘనంగా సన్మానించారు. ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఆదేశాలతోనే బోధన్ డివిజన్ పరిధిలోని గ్రామాలలో జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీడీవో కిషోర్, సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, ఎడపల్లి ఎంపీడీవో శంకర్, ఎంపీడీవో గంగాధర్, ఎడపల్లి ఎంపీవో మన్మోహన్ శర్మ తదితరులు ఉన్నారు.



# పీకే ఓసీపీ మూతపడితే ఇల్లందు మనుగడ ప్రశ్నార్ధకం

- ❍ బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం..
- ❍ సింగరేణి పరిరక్షణ కోసం ఎమ్మెల్యేలు, పార్టీలు ఏకం కావాలి..
- ❍ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం గుర్తించిన బొగ్గు బ్లాక్‌లను సంస్థకు కేటాయించకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని చూస్తే తవ్వకాలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ఏకమై పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు.కేంద్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వకుండా బొగ్గు బ్లాక్‌లను టెండర్ ద్వారా అదానీ గ్రూప్, ఏఎంఆర్, మెగా కృష్ణారెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ జెన్‌కో సంస్థలు కొనుగోలు చేయడానికి టెండర్ ఫారాలు తీసుకున్నాయని ఆయన ఆరోపించారు.సింగరేణి బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటుపరం అయితే సంస్థ మనుగడ కుంటుపడుతుందని, వేలాది మంది కార్మికులు, అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణి గనులు దక్కాలంటే కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరిన ఆయన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని, యువ కార్మికులు తమ భవిష్యత్తు కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, టి.రమేశ్‌కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంతటి రాయలింగు గౌడ్ కు,కన్నీటి వీడ్కోలు

ఉన్న కాలంలో రాయలింగు గౌడ్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ నేతగా పేరుగాంచారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ఆసరగా చేసుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ నేతగా ఎదిగారు. అంతటి రాయలింగు గౌడ్ పార్తివ దేహాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారి నగునూరి అశోక్, వరప్రసాద్, గాజుల రాజమల్లు, పారుపల్లి గణపతి, గౌడ సంఘం నేతలు,నివాసానికి వచ్చి రాయలింగు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారి నగునూరి అశోక్ తో పాటు పట్టణ మండల ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు. రాయలింగు గౌడ్ మంచి మనసున్న వ్యక్తిగా గుర్తింపు పొందార ని , గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని పలువురు వక్తలు కొనియాడారు. అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు, గ్రామ అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు.



## సింగరేణి ఇంచార్జీ సీఎండీగా కృష్ణభాస్కర్ బాధ్యతలు

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఆయన ప్రస్తుత చైర్మన్ ఎన్.బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు.ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణభాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి.ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్‌కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులస్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్‌గా విధులు నిర్వహించారు.తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్‌గానూ, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీగానూ వ్యవహరించారు.

# నేడు జరిగే సర్పంచ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు

**- మండలంలో 228 పోలింగ్ కేంద్రాలు,**
**559 మంది పోలింగ్ సిబ్బంది ఏర్పాటు**
**- పోలీసు సిబ్బంది 185, డిస్ట్రిబ్యూషన్ సిబ్బంది 150**
**- ఎంపీడీవో దివ్యదర్శన్ రావు**



**సుల్తానాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు మండలంలో జరిగే అన్ని గ్రామ పంచాయతీల పోలింగ్కు గాను ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలంలోని, గ్రామ పంచాయతీ సర్పంచ్,ఎన్నికలకు సంబంధించి, 228 పోలింగ్ కేంద్రాలు, 559 పోలింగ్ సిబ్బంది, 185 మంది పోలీస్ సిబ్బంది, 150 మంది డిస్ట్రిబ్యూషన్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 18 రుట్లకు గాను,18 బస్సులు,18మంది రూట్ ఆఫీసర్లను, ఐదుగురు జోనల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం మండలంలోని, గ్రామ పంచాయతీలలో 07 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు పోలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. రెండు గంటల నుండి ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల కౌంటింగ్ జరుగుతుందని, కౌంటింగ్ పూర్తి కాగానే ఉపసర్పంచ్ ఎన్నిక జరిగిన అనంతరం, పోలింగ్ సిబ్బంది జూనియర్ కళాశాలలో హెూల్ మెటీరియల్ అందజేస్తారన్నారు. దీంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రక్రియ పూర్తి అవుతుందని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తెలిపారు. ఎలాంటి అవకతవకతలు జరగకుండా సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించామని స్పష్టం చేశారు.

# చివరి దశ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**జమ్మికుంట, ఇల్లందకుంట, హుజూరాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**



హుజురాబాద్, డిసెంబర్ 16 (జనం సాక్షి) :
మూడవ దశ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు ఉన్నారు.

### పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు

# అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ముస్తాబాద్ డిసెంబర్ 16 (జనంసాక్షి)**
మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఈసందర్భంగా ముస్తాబద్ , పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 33 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నా మన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో



నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాల ని, పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సం బంధిత ఉన్నతా ధికారులకు సమాచారం అందించా లన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (MCC) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియ మావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

**వీణవంక డిసెంబర్ 16,(జనంసాక్షి):**
వీణవంక బుధవారం జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం వారు ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను సిపి గౌస్ ఆలం వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**
మూడవదశ కరీంనగర్ కమీషనరేట్ పరిది లోని వీణవంక ,మండలాల పరిధిలోని26 గ్రామపంచాయతీ

**మొత్తం పోలింగ్ కేంద్రాలు**
ముఖ్య భద్రతాంశాలు:మండలానికి ఇద్దరు ఏసీపీలను అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సున్నిత, సమస్యాత్మక కేంద్రాలు గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహా రించడంతో పాటు,వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. బలగాల మోహరింపు ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో రూట్ రూట్ మొ బైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొం దించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎన్నికలు జరిగే మండలానికి ప్రత్యేకంగా 2 ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు.ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్రం నిబంధనలు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం,పార్టీ చిహ్నాలు,ప్రజలు గుంపుల గుమ్మి కూడడం పూర్తిగా నిషేధం.పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు**
మూడవ విడత ఎన్నికల బందోబస్తుగా పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ గౌస్ ఆలం తెలిపార.ఇందులో ఏసీపీలు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్ళు, స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు,హొంగార్డ్స్ తో స్పెషల్ బెటాలియన్,స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. కమ్యూనికేషన్ నిఘా సమాచారం వేగంగా చేరవేసేందుకు మండలానికి అదనంగా రిపీటర్,బేస్ సెట్లను ఏర్పాటు చేసి,వైర్ లెస్ కమ్యూ నికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుం దని సీపీ గౌస్ ఆలం వివరించారు. నిషే ధాజ్ఞలు శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బి ఎన్ ఎస్ఎస్‌లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞ లను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం**
ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వారి వెంట హుజురాబాద్ ఏసిపి మాధవి,జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి,తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మంత్రిని కలసిన నాయకులు

**ముత్తారం డిసెంబర్ 16(జనంసాక్షి)**
ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులు కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి గ్రామ అభివృద్ధికి కృషికి సహకరించాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ,మండల అభివృద్ధి ప్రత్యేక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొట్టె ఉపేందర్, అనవేన తిరుపతి బర్ల రాజు, లక్కం ప్రభాకర్, మేడగొని అంజి,స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద కొడప్గల్ మండలంలో నేడే ఎన్నికలు

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 16 (జనంసాక్షి):**



మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలవుతుందని తెలిపారు. కాగా మండలంలోని 24 పంచాయతీల్లోని 4 గ్రామాలు ఇప్పటికే ఏకగ్రీమవగా మిగతా 20 గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సిబ్బం దికి ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పలు సూచనలు చేశారు. సామాగ్రిని తీసుకొని సిబ్బంది తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు చేరుకున్నారు. ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి వివిధ ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వెళ్లిన గ్రామస్తులు తిరిగి వస్తున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..

**.గంభీరావుపేట డిసెంబర్ 16 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండలం కేంద్రానికి చెందిన మన వార్త రిపోర్టర్ మిట్టపల్లి బాలరాజు గత 15 రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం రోజున మరణించారు. వారికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబమైన వారికి టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్షుడు అబ్దుల్ రహీం కార్యవర్గ సభ్యులు అరిగే రమేష్, పల్లె శ్రీనివాస్, అర్జున్ రెడ్డి తోపాటు మాజీ అధ్యక్షుడు పాపా గారి యాదగిరి గౌడ్, బొంగు మల్లేశం సంతోష్ లతో కలిసి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు నగదు అందజేశారు.



### మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు

# కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్..

❑ శాంతియుత..స్వేచ్ఛాయుత..నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..

❑ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని,పెద్దపల్లి, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెలలలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో..మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-563 కలవు.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ-02, ఏసీపీ-07, సీఐలు-32,ఎస్ఐలు-97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు-270, కానిస్టేబుళ్లు-520, హెూంగార్డులు-240, ఆర్మ్డ్ సిబ్బంది-190,క్యూఆర్ టీమ్స్-54,రూట్ మొబైల్ పార్టీలు-57,మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ గారు విజ్ఞప్తి చేశారు.

# 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

❑ 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ ❑ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

❑ మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,డిసెంబర్ 16(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం 85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు



తమ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల గెలుపు కోసం రాజకీయ నేతల ప్రచారం

## - సుద్దాల గ్రామంలో రసవత్తర పోటీ..!

**సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) :** మండలంలోని 27 గ్రామపంచాయతీలలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల కోసం వివిధ పార్టీల నేతలు తమ అనుచరుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రచారం నిర్వహించగా, బిజెపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి సుద్దాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా సుద్దాలలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని సుద్దాల గ్రామపంచాయతీ కి జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మినుపాల ఢిల్లేశ్వర్రావును బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రచారం నిర్వహించగా, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓజ్జ సంపత్ యాదవ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి బీసీ నినాదాన్ని చాటాలని ఓదెల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గంట రాములు యాదవ్ ప్రచారం నిర్వహించి, సంపత్ యాదవ్ను గెలిపించాలని ప్రజల్ని కోరారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి తన అనుచరుడైన కడారి అశోక్ రావు బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనుండడంతో కత్తెర గుర్తుపై ఓటు వేసి కడారి అశోక్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని గుజ్జుల రామకృష్ణారెడ్డి ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఇది ఏమైనా సుద్దాలలో రసవత్తరమైన పోటీ ఉండడంతో నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు.

### పాలకుడుని కాధు ప్రజాసేవకుడిని!

# ఆదరించి ఆశీర్వదించండి..!

- ✧ గ్రామానికి సేవ చేస్తా! ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నా..!
- ✧ బ్యాట్ గుర్తును గెలిపించండి..!
- ✧ సుద్దాల గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మినుపాల ఢిల్లేశ్వర్ రావు



**సుల్తానాబాద్,డిసెంబర్ 16(జనంసాక్షి) :** పాలకుడిగా కాకుండా ప్రజాసేవకుడిగా పనిచేస్తానని, ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని, ఆదరించి, ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేస్తే సుద్దాల గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాను అని సుద్దాల గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మినుపాల దిల్లేశ్వరరావు ప్రజలను కోరారు. నేడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సుద్దాల గ్రామ అన్ని వర్గాల ప్రజలను కోరారు. సుద్దాల గ్రామంలో మాకు ఉన్నటువంటి రాజకీయ ప్రస్థానం నేటి వరకు కొనసాగుతుందని, సుద్దాల గ్రామాన్ని ఇప్పటికే పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో 90 లక్షలతో అభివృద్ధి చేసి చూపించామని, తనను సర్పంచ్ గా గెలిపించిన వెంటనే సుద్దాల గ్రామానికి నిధుల వరద వస్తుందని, గ్రామంలో అన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఢిల్లేశ్వర్ రావు తెలిపారు. సుద్దాల గ్రామ మాజీ సర్పంచ్ కాసర్ల అనంతరెడ్డి అంజలి, గతంలో ఏ విధంగా అభివృద్ధి చేశారు అదేవిధంగా సుద్దాల గ్రామాన్ని అన్ని రంగాల్లో సుందరంగా తీర్చి దిద్దుతానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని సిసి రోడ్లు చేస్తానన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరుస్తానని, నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పిస్తానని, వీధి దీపాలతో పాటు, గ్రామంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గ్రామంలో యువత కోసం గ్రంథాలయాలను ఏర్పాటు చేసి వారు ఉద్యోగ రంగంలో రాణించే విధంగా కృషి చేస్తానని, మహిళ లకు మహిళ భవన నిర్మాణం తో పాటు, రుణాలు మంజూరు చేసే విధంగా మహిళలు స్వశక్తితో బ్రతికే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని డిలేశ్వర్రావు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ కాసర్ల అంజలి అనంతరెడ్డి, సంపత్ యాదవ్, బీసీ నేత బొంకూరి ఐలయ్య యాదవ్ తో పాటు, అవునూరి సది, ఆంజనేయులు, రమేష్, ఇంకా గ్రామంలో ఉన్న అనేకమంది పెద్దల సహకారంతో సర్పంచ్గా ఎన్నికైన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతామని డిల్లేశ్వరరావు స్పష్టం చేశారు. నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల పోలింగ్లో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని సుద్దాల గ్రామ ఓటర్లను వేడుకున్నారు.

### ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- మండలంలో 27 గ్రామపంచాయతీలకు ఏర్పాట్లు పూర్తి



**సుల్తానాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** నేడు మండలం లోని 27 గ్రామ పంచాయతీలో గాను జరగబోయే సర్పంచ్ ఎలక్షన్ల ఏర్పాట్లలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఏర్పాట్లను సందర్శించి పలు సూచనలు చేశారు. అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవకతలు జరగకుండా తగు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ బ్యాలెట్ తో పాటు, బాక్సులు, సెంటర్ల ఏర్పాటు చేసి సిబ్బందిని సమాయత్తం చేశారు. ఏసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలోని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, తహసిల్దార్ బసీరుద్దీన్ తదితరులు ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ టీచర్లతో పాటు రెవెన్యూ సిబ్బంది కార్యదర్శులు ఇతర ప్రభుత్వ కార్యాలయ అధికారులను నియమించి పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశారు.